క్లుప్తంగా

దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్, ఎస్‌ఐ, నాయకులు

లక్కవరపుకోట: మండలంలోని గేదెలవాని పాలెం గ్రామ సమీపంలోని గోకులం ఆధ్వర్యంలో గేదెలవానిపాలెం,గనివాడ, వేచలవు వానిపాలెం గ్రామాలకు చెందిన సుమారు 300 మంది పేదలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు,తహసీల్దార్ టి.రామకృష్ణ, ఎస్‌ఐ ఎస్.ముకుందరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, చుట్టుపక్క గ్రామాలపెద్దలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష సహకారం



ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న సర్పంచ్ ఈశ్వరరావు

చీపురుపల్లి: పట్టణంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో నిర్మాణంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయానికి వి.పి.రేగ సర్పంచ్ శ్యాంశెట్టి ఈశ్వరరావు రూ.1,00,116 ఆర్థిక సహకారం చేశారు. బుధవారం తన నివాసంలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు ఎస్.వి.జి.శ్రీనివాసరావు, దాసరి రవి, గంట్యాడ విష్ణు, అప్పికొండ ఆదిబాబులకు నగదు అందజేశారు.

చింతపల్లిపేటలో భూరీసర్వే



భూరీసర్వేను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ అప్పలనాయుడు

గుర్ల: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా మండలంలోని చింతపల్లిపేటలో సమగ్ర భూరీసర్వేను సిబ్బంది డ్రోన్‌తో బుధవారం చేపట్టారు. సర్వే పనులను మాజీ సర్పంచ్ జమ్ము అప్పలనాయుడు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలు సమగ్ర రీసర్వే ద్వారా పరిష్కారం కానున్నాయని ఆయన చెప్పారు. వీఆర్‌ఓ అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుల హెల్ప్‌లైన్ పోస్టర్ ఆవిష్కరణ



హెల్ప్‌లైన్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎంపీడీఓ

చీపురుపల్లి: వృద్ధుల జాతీయ హెల్ప్‌లైన్ పోస్టర్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో విజయనగరం, శ్రీకాకుళం జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ జి.సింహాచలంతో కలిసి ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు బుధవారం ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధుల కోసం 14567 టోల్‌ఫ్రీ నంబర్‌తో జాతీయ హెల్ప్‌లైన్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఎవరైనా ఈ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి వృద్ధులకు అన్యాయం జరిగినా, భావోద్వేగ సహాయం, వ్యక్తిగత, కుటుంబ తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. హెల్ప్‌లైన్ నుంచి సిబ్బంది స్పందించి వృద్ధులకు తగు సహాయం అందజేస్తారని తెలిపారు.

పీహెచ్‌సీ సందర్శన

వేపాడ: స్థానిక పీహెచ్‌సీని ఎంపీడీఓ పట్నాయక్, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ బుధవారం సందర్శించారు. ఓపీ, పీహెచ్‌సీ పరిధిలోని గర్భిణుల వివరాలు, రోగులకు అందిస్తున్న సేవలు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు.

100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

జామి: మండలంలోని అలమండ గ్రామంలోని అమరావతి జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా 100 అడుగుల జాతీయ జెండాతో ఆ గ్రామంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ పి.భాస్కరరావు, ప్రిన్సిపాల్ జగదీష్ పాల్గొన్నారు.

మన ఓటు.. మన భవిష్యత్

ప్రజలకు రాజ్యాంగం కల్పించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, ప్రజలు దాన్ని సద్వినియోగించుకోవాలని అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి ఓటు హక్కు అని, మన భవిష్యత్‌ను, దేశం తలరాతను మార్చే ఓటును నిర్లక్ష్యం చేయడం నేరం అని అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని రెవెన్యూ కార్యాలయాలు, విద్యాలయాలు, సచివాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లను, ఉత్తమ బీఎల్‌ఓలను అధికారులు సత్కరించారు. అర్హులంతా ఓటర్లగా నమోదు కావాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అర్హులందరితో ఓటు హక్కుకు నమోదు చేయించేందుకు కృషి చేస్తామని, ప్రజలకు ఓటు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తామని అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



శృంగవరపుకోట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈఆర్‌ఓ,డిప్యూటీ కలెక్టర్ పద్మావతి



లక్కవరపుకోట: ఉత్తమ బీఎల్‌ఓ సురేష్‌కు ప్రసంశాపత్రం అందజేస్తున్న తహసీల్దార్ రామకృష్ణ



గజపతినగరం: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు



మెరకముడిదాం: సీనియర్ ఓటరును సన్మానిస్తున్న తహసీల్దార్ రత్నకుమార్



గంట్యాడ: లక్కిడాం హైస్కూల్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న హెచ్‌ఎం చిన్నంనాయుడు



బొండపల్లి: గొట్లాంలో సీనియర్ ఓటరును సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ సరోజిని, పీఏసీఎస్ చైర్మన్ రమణ



చీపురుపల్లి: సీనియర్ సిటిజన్లను సత్కరిస్తున్న ఆర్డీఓ అప్పారావు, తహసీల్దార్ సురేష్



దత్తిరాజేరు: పెదకాద వీఆర్‌ఓ భవానీకి ఉత్తమ బీఎల్‌ఓ అవార్డును అందిస్తున్న కలెక్టర్ సూర్యకుమారి



చీపురుపల్లి: ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు



కొత్తవలస: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు



వేపాడ: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్ కృష్ణంరాజు తదితరులు



గంట్యాడ: విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ ప్రసన్న రాఘవ, అధికారులు



దత్తిరాజేరు: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్ రమేష్



బొండపల్లి: బోడసింగిపేటలో అధికారులు, విద్యార్థుల మానవహారం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో గడప గడపకూ వెళుతున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రంగరాయపురం గ్రామంలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతీ గడపకూ వెళ్లి మూడున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో చేకూరిన లబ్ధిని వివరించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. గ్రామస్తులు చెప్పిన పలు సమస్యలను నమోదు చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 157 రోజుల్లో నియోజకవర్గంలోని 38వేల గడపలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నామని, వాటిలో 70 శాతానికి పైగా పరిష్కరించామని, మిగతా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ డేగల సాయిలక్ష్మి, రేగ ఎంపీటీసీ బొడ్డు గణపతి, ఎస్.కోట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దొడ్డు రాంబాబు, నాయకులు జగ్గన్నదొర,కోళ్ల కృష్ణ, కొట్యాడ శ్రీనివాసరావు, సీహెచ్.మాధవరావు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల విభజనకు అవకాశం



మాట్లాడుతున్న ఎంపీపీ చలం నాయుడు

బొండపల్లి: వివాహం అయిన వారు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డు నుంచి వేరుపడి, కొత్తగా రేషన్ కార్డు పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంపీపీ చల్ల చలం నాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహ ధ్రువీకరణ పత్రాన్ని సచివాలయాల్లో అప్పగించి, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసుకుంటే తల్లిదండ్రుల రేషన్ కార్డు సదరు వ్యక్తుల పేర్లు తొలగిస్తారని, అనంతరం కొత్త కార్డు మంజూరు చేస్తారని చెప్పారు. మండలంలో 15, 680 మెట్రిక్ టన్నుల ధాన్యం ఈఏడాది దిగుబడి వస్తుందని అంచనా వేయగా, ఇంత వరకు 8వేల మెట్రిక్ టన్నుల ధ్యానం సేకరించామని తెలిపారు. మరో 5 వేల టన్నులు సేకరించాలని కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారని, ఇందుకు ప్రత్యేక యాప్ ద్వారా ధ్యానం ఉన్న రైతుల వివరాలను సేకరించి జియోట్యాగింగ్ చేచించాలని సూచించారు. ఎంపీడీఓ ఏ.వేదవతి, ఈఓపీఆర్డీ సీహెచ్.సుగుణాకరరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



మాట్లాడుతున్న ఎస్‌ఐ రాజేష్

వేపాడ: బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే పోలీసులకు, మహిళా పోలీసులకు సమాచారం అందించాలని వల్లంపూడి ఎస్‌ఐ రాజేష్ సూచించారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో విద్యార్థినులకు బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో, దిశ చట్టం, యాప్, బాలికల హక్కులపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ బాల్య వివాహాలకు పాల్పడే వారికి జైలు శిక్ష తప్పదన్నారు. ఆడపిల్లలకు ఇష్టంలేకుండా వారి ఫోటోలు తీయడం కూడా నేరమేనని అన్నారు. ఎలాంటి సమస్య తలెత్తినా తక్షణమే మహిళా పోలీసుకు సమాచారం ఇవ్వాలని లేదా దిశ యాప్‌ను వినియోగించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఎంపీటీసీ గంగతల్లి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కామేశ్వరి, భాగ్య, మహిళా పోలీస్ శ్రీదేవి, ఆశ వర్కర్లు , వేపాడ, బక్కునాయుడుపేట వలంటీర్లు, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణం పరిశీలన

దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి వద్ద జాతీయ రహదారిలో రాణి సర్కార్ కాలువపై చేపడుతున్న కల్వర్టు నిర్మాణ పనులను ఇరిగేషన్ జేఈ రూప బుధవారం పరిశీలించారు. కాలువ ద్వారా సాగునీటి సరఫరాకు ఇబ్బందులు కలుగకుండా కల్వర్టు నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వింధ్యవాసి సర్పంచ్ రంభ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత, దేశభక్తిపై నృత్య రూపకం



చిన్నారుల నృత్య రూపకం

చీపురుపల్లి: దేశ భక్తి భావం పెంపొందించుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలనే భావంతో పట్టణానికి చెందిన ఐ డ్యాన్స్ స్కూల్ విద్యార్థులు చేసిన నృత్య రూపకాలు అలరించాయి. రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు, గురువారం గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఎస్‌ఐ ఏ.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పట్టణంలోని మూడు రోడ్ల జంక్షన్ వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఐ జి.సంజీవరావు ప్రారంభించారు. విద్యార్థుల నృత్య రూపకాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. డ్యాన్స్ మాస్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత



నియామకపత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ, వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని సచివాలయం–1, 5 పరిధిలో ఖాళీగా ఉన్న రెండు గ్రామ వలంటీర్ల పోస్టులకు ఇటీవల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రామకృష్ణరాజుతో కలిసి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు బుధవారం నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గ్రామ వలంటీర్ వ్యవస్థను పలు రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. నాయకులు ఇప్పిలి గోవింద, కరిమజ్జి శ్రీను, పతివాడ రాజారావు, బాణాన శ్రీను, రమణ, మంగళగిరి శ్రీను పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ బేగం, పీఈటీ రామలక్ష్మి

మెరకముడిదాం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–19 రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఎంపిక య్యారు. రోప్ స్కిప్పింగ్ పోటీలకు కె.సంధ్య, ఫుట్‌బాల్ పోటీలకు ఆర్.అనిత, సిహెచ్.గౌరీ, పి.ఉమ, ఏ.కామేశ్వరి జిల్లా తరఫున అర్హత సాధించారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ ఎస్.కె.గౌష్యాబేగం, పీఈటీ బెల్లాన రామలక్ష్మి, ఉపాధ్యాయినులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గజపతినగరం: మండల కేంద్రంలో మెంటాడ జంక్షన్ రోడ్డు, వెంకటగాయత్రి, కృష్ణారావు ఆస్పత్రి రోడ్డు తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డీఈ శివకుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థిక సహాయం

వేపాడ: మండలంలోని బల్లంకి గ్రామానికి చెందిన కణితి సోమనాథం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మంచానికే పరిమితమయ్యారు. బాధితుడిది పేద కుటుంబం కావడంతో కాలు శస్త్రచికిత్స కోసం గాజువాక హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యుడు రాఘవరెడ్డి రూ.15 వేలు బుధవారం అందజేశారు.



బాధితుడికి నగదు అందజేస్తున్న రాఘవరెడ్డి

ఘనంగా అమ్మవార్ల తీర్థం



కొత్తవలస రూరల్: పైడితల్లి అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



వేపాడ: వల్లంపూడిలో ఎడ్ల పరుగు ప్రదర్శన

కొత్తవలస రూరల్: మండలంలోని వీరభద్రపురంలో వెదుళ్ల పైడితల్లి, మిందివలసలో బండిమాంబ అమ్మవార్ల తీర్థం బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవార్లకు పూజలు చేశారు. తీర్థం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మిందివలసలో కోలాటం పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో నిలిచిన శ్రీరామపట్నం, జొన్నవరం గ్రామాలకు చెందిన కోలాటం బృందాలకు రూ.15,016, ద్వితీయ స్థానంలో నిలిచిన జైతవరం బృందానికి రూ.10,016, తృతీయ స్థానంలో నిలిచిన వీరభద్రపేట బృందానికి రూ.8,016 నగదు బహుమతిని గ్రామ నాయకులు పొలమరశెట్టి రామకృష్ణ, పెద్దలు అందజేశారు.

ఆకట్టుకున్న ఎడ్ల పరుగు ప్రదర్శన

వేపాడ: వల్లంపూడి గ్రామంలో సాంబమూర్తి తీర్థం సందర్భంగా బుధవారం నిర్వహించిన ఎడ్ల పరుగు ప్రదర్శన ఆకట్టుకుంది. పోటీల్లో 15 జతల ఎద్దులు పాల్గొన్నాయి. మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన ఎద్దులకు సంబంధించిన యజమానులకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. తీర్థం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

లోకేష్ పాదయాత్రతో టీడీపీ భూస్థాపితం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం



మాట్లాడుతున్న రొంగలి జగన్నాథం

శృంగవరపుకోట: ఎమ్మెల్యేగా గెలవలేని నారా లోకేష్ పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ ఖతం కావడం ఖాయం, ఈ దెబ్బతో పార్టీ భూస్థాపితమవుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం అన్నారు. ఎస్.కోటలోని తన నివాసంలో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా అనుమతులిచ్చిందన్నారు. చంద్రబాబు సభల్లో 11మంది చనిపోతే.. నిబంధనలతో ప్రభుత్వం జీఓ నంబర్–1 తెచ్చిందని, అన్ని రాజకీయపార్టీలకు నిబంధనలు ఒకేలా వర్తిస్తాయని చెబుతున్నా టీడీపీ వారు నానా యాగీ చేస్తున్నారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు లోకేష్ యాత్రతో జగన్‌కు భయం పట్టుకుందని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకే బెదరకుండా బయటికొచ్చి ఒక్కడిగా చరిత్ర సృష్టించిన జగన్, ఎమ్మెల్యేగా గెలవలేని లోకేష్‌కు భయపడతారా అని ప్రశ్నించారు. గంజాయి స్మగ్లర్‌గా కోట్లు గడించిన అయ్యన్న తాగితే ఒకలా, తాగకుంటే మరోలా మాట్లాడుతూ సీఎం జగన్‌ను విమర్శిస్తూ మైలేజ్ కోసం అవస్థలు పడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఎంతమంది కలిసి వచ్చినా వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రను అడ్డుకోలేరని, సీఎం జగన్‌కు ప్రజల అండ ఉందన్నారు.